నేడు ఉపాధి హామీ పథకం ప్రజా వేదిక

రామారెడ్డి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గల ప్రజా వేదిక కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఏలేటి తిరుపతిరెడ్డి శు క్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని గ్రామాల్లో గత సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఉపాధి హామీ పథకం పనులు సక్రమంగా జరిగాయా? లేదా? అనే విషయాలు చర్చించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.



లింగ నిర్ధారణపై.. నిఘా





- జిల్లాలో ఈ దందాపై కలెక్టర్, ఎస్పీ సీరియస్
- యథేచ్ఛగా లింగనిర్ధారణ చేస్తున్న వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించే అవకాశం
- కేసులు నమోదైనా.. బెయిల్‌పై వస్తున్న నిందితులు
- ఇటీవల రాజంపేటలో స్కానింగ్ నిర్వాహకుడు, పలువురు ఆర్ఎంపీలపై కేసు నమోదు
- వీరికి మరికొందరు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సహకరించినట్లు ఆరోపణలు
- వీరిపై సైతం కేసులు పెట్టేందుకు చర్యలు
- ఆరా తీస్తున్న వైద్య ఆరోగ్య, పోలీసు శాఖలు
- ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలంటూ వైద్య ఆరోగ్య శాఖకు ఆదేశాలు

కామారెడ్డి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్‌లు గుట్టుగా లింగ నిర్ధారణ చేస్తుండడంపై జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వా న్, ఎస్పీ సింధూశర్మలు సీరియస్‌గా తీసుకుంటున్నట్లు తెలిసింది. లింగ నిర్ధారణ దందా చేస్తున్న వారిపై నిఘాపెట్టాలని జిల్లాలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలని వారు వైద్య ఆరోగ్యశాఖకు ఆదేశించినట్లు సమాచారం. పోలీసుశాఖ సైతం లింగ నిర్ధారణపై నిఘా పెట్టాలని ఎస్పీ ఆదేశించినట్లు తెలిసింది. లింగానిర్ధరణ కేసులో ఇటీవల పట్టుబడ్డ నిర్వాహకులు, వారికి సహకరించిన వారిపై కేసులు నమోదవుతున్నా.. జైలుకు వెళ్తున్నా.. బెయిల్‌పై వస్తూ.. పదేపదే అదే దందా నిర్వహిస్తున్నారని సమాచారం. దీనిపై పోలీసుశాఖ సీరియస్‌గా తీసుకున్నట్లు తెలిసింది. లింగ నిర్ధారణ దందా చేస్తున్న వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు పోలీసు శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. అదేవిధంగా రాజంపేటలో స్కానింగ్ నిర్వాహకుడు లింగనిర్ధారణ చేస్తున్న దందాను ఇటీవల పోలీసులు గుట్టురట్టు చేశారు. ఈ దందాకు కొందరు ఎన్ఎంలు, ఆశవర్కర్లు సహకరించారని ఆరోపణ లు ఉన్నాయి. దీనిపై పోలీసు, వైద్య ఆరోగ్య శాఖ ఆరా తీస్తోంది. వారిపై సైతం కేసులు నమోదు చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిసింది.

రాజంపేటలో గుట్టురట్టు

రాజంపేట మండల కేంద్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న లింగ నిర్ధారణను పోలీసులు గుట్టురట్టు చేసిన విషయం తెలిసిందే. మండల కేంద్రానికి చెందిన బల్ల రవీందర్ తన ఇంటివద్ద అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నాడడంతో సీసీఎస్ పోలీసుల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. అంతేకాకుండా సిద్దిపేట జిల్లా వర్గల్ మండలానికి చెందిన ఓ మహిళకు లింగ నిర్ధారణ చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. రవీందర్ గతంలో రాజంపేటలోని ఓ ఆసుపత్రిలోని స్కానింగ్ విభాగంలో పని చేశాడు. 2021 సంవత్సరంలో ఓ ఆసుపత్రి సీజ్ అవడంతో అతను వేరే అక్రమ మార్గాలను ఎంచుకుని ఎలాగైనా డబ్బులు సంపాదించాలని ఆన్‌లైన్‌లో అల్ట్రాసౌండ్ స్కానర్ గురించి తెలుసుకుని దానిని కొనుగోలు చేశాడు. ఆ మిషన్‌ను ఎవరికి అనుమానం రాకుండా రవీందర్ తన ఇంట్లో ఉంచి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ.. అక్రమ దందాకు తెరలేపాడు. లింగ నిర్ధారణ కోసం అల్ట్రాసౌండ్ మిషన్ అమ్మిన ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన పోటాల సాంసన్, క్రిష్ణ జిల్లాకు చెందిన చింతలపుడి దుర్గప్రసాద్‌తో పాటు లింగ నిర్ధారణ చేసేందుకు మహిళలను పంపిస్తున్న కామారెడ్డి పట్టణానికి చెందిన బోయిన యాదగిరి, నర్సపల్లికి చెందిన బక్కి ప్రవీణ్‌కుమార్‌లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.

ఏఎన్ఎంలు,ఆశాల సహకారం?

కామారెడ్డి పట్టణంతో పాటు రాజంపేట మండల కేంద్రంలో ఇటీవల లింగ నిర్ధారణ చేస్తున్న సెంటర్లపై పోలీసులు దాడులు చేసి కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే సదరు ఆసుపత్రి సెంటర్ నిర్వాహకులకు పలువురు ఆర్ఎంపీలు, పీఎంపీలు సహకరించగా.. వారిపై సైతం కేసు నమోదుచేశారు. అదేవిధంగా జిల్లాలోని కొందరు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు లింగ నిర్ధారణ చేసే నిర్వాహకులకు సహకరించినట్లు సమాచారం. రాజంపేట మండలంలోని పలువురు ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలను పోలీసు నిఘా వర్గాలు, వైద్య ఆరోగ్య శాఖ అనుమానిస్తున్నారు. వారిపై ఆరా తీస్తున్నారు. లింగ నిర్ధారణ నిర్వహించే నిర్వాహకులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని పలువురు సిబ్బంది సైతం సహకరించారని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పోలీసు శాఖ, వైద్య ఆరోగ్య శాఖ నిఘా పెట్టి వివరాలు సేకరిస్తున్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే గర్భవతుల వివరాలను పలువురు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు సేకరించి లింగ నిర్ధారణ నిర్వాహకులకు చేర వేస్తున్నారని సమాచారం. అమాయక గర్భిణులకు మాయమాటలు చెప్పి వారిని సదరు ఆసుపత్రి, సెంటర్‌కు పంపించి పరోక్షంగా పలువురు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు లింగ నిర్ధారణకు సహకరించారనేది పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. అంతేకాకుండా దీనిపై పోలీసు శాఖ మరింత లోతుగా వైద్య ఆరోగ్య శాఖతో విచారణ చేపడుతోంది.


నిబంధనలకు విరుద్ధంగా..

గర్భంలోని శిశువు, తల్లికి ఎలాంటి ఆరోగ్య సమస్య లు లేకున్నా. వివిధ కారణాలతో ఆడపిల్ల అయితే చాలు జిల్లాలో కొందరు అబార్షన్లు చేయిస్తున్నా రు. ఈ క్రమంలో ఎంతోమంది మహిళలు తమకు ఇష్టం లేకపోయినా కుటుంబీకులు, బంధువుల ఒత్తిడితో అబార్షన్లు చేయించుకుని గర్భశోకాన్ని అనుభవిస్తున్నారు. ఈ అబార్షన్ల తతంగంలో ప్రైవేట్ ఆసుపత్రులే కీలకంగా మారుతున్నాయి. ఆయా ఆసుపత్రులకు గర్భిణుల ను తీసుకువచ్చే విషయంలో వివిధ క్లినిక్‌లు, ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేసే స్టాఫ్‌నర్సులు, ఆయా ఆసుపత్రులకు కమీషన్ల కోసం రోగులను, గర్భిణులను పంపించే పలువురు ఆర్ఎంపీలు, పీఎంపీలు కీలకంగా వ్యవహరిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ముందుగానే ఓ రేట్ మాట్లాడుకుని ప్రైవేట్ ఆసుపత్రులకు కేసులు పంపుతున్నారు. దీంతో నిబంధనలు పాటించకుండా అబార్షన్లు విచ్చలవిడిగా చేస్తూ.. ఆడపిల్లలను తల్లికడుపులోనే చంపేస్తున్నారు. పలు స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు, కొందరు మిడిమిడి జ్ఞానంతో వైద్యులుగా చలమణి అవుతూ ఏకంగా రేడియాలజిస్టులు లేకుండానే స్కానింగ్‌లు నిర్వహిస్తూ.. నిబంధనలకు విరుద్ధంగా కడుపులో ఉన్నది ఆడో? మగో? చెబుతూ అబార్షన్లు చేయిస్తూ తమ జేబులను నింపుకుంటున్నారు.

సమన్వయంతో తనిఖీలు

జిల్లాలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు,స్కానింగ్ సెంటర్‌లు నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారని ఆరోపణలు వస్తుండడం.. ఇటీవల కామారెడ్డి, రాజంపేటలో లింగ నిర్ధారణ దందా బయటపడడంపై జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ సింధూశర్మలు సీరియస్‌గా తీసుకున్నారు. జిల్లాలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు,స్కానింగ్

(మిగతా 8వ పేజీలో...)




అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

ఎల్ఆర్ఎస్ సర్వే పక్కగా, వేగవంతంగా నిర్వహించాలి : కలెక్టర్

- అడ్లూర్‌లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పరిశీలన

కామారెడ్డి టౌన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఎల్ఆర్ఎస్ సర్వేను పక్కగా, వేగవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్‌లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పథకం సర్వేను మార్గదర్శకాలకు అనుగుణంగా, వేగవంతంగా సర్వే నిర్వహించాలని తెలిపారు. రెవెన్యూ మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారులు సంయుక్తంగా భూములను పరిశీలించాలని తెలిపారు. వివరాలను సర్వే యాప్‌లో పొందుపరచాలని తెలిపారు. ప్రతిరోజు నివేదికలను అప్‌డేట్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ రంగనాథ్‌రావు, మున్సిపల్ కమీషనర్ సుజాత, తహసీల్దార్ జనార్ధన్,

మిగతా 8వ పేజీలో...


ప్రమాదానికి గురైన ఎమ్మెల్యే వాహనం

ఆదిలాబాద్ ఎమ్మెల్యే కారును ఢీకొట్టిన లారీ

- స్వల్ప గాయాలతో బయటపడిన పాయల శంకర్

సదాశివనగర్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్‌కు కారులో వస్తున్న ఎమ్మెల్యే వాహనాన్ని మార్గ మధ్యలో మండలంలోని పద్మాజీవాడీ ఎక్స్ రోడ్డు వద్ద లారీ వెనుక వైపు నుంచి ఢీకొట్టింది. ఈ ప్రాంతంలో బ్రిడ్జి పనులు కొనసాగుతుండడంతో.. సర్వీస్ రోడ్డుపై వేసిన స్పీడ్ బ్రేకర్‌ల

మిగతా 8వ పేజీలో...

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశాం

- జిల్లాలో 318 ఇసుక అక్రమ రవాణా కేసులు నమోదు చేశాం
- సంవత్సర కాలంలో 190 కేసులు పెట్టాం
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం
- బ్రాండ్ అంబాసిడర్‌లుగా విద్యార్థులను నియమిస్తున్నాం
- బాలబాలికల్లో ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నాం
- జిల్లాలో అల్ప్రాజోలం, గంజాయిపై ప్రత్యేక నిఘా
- మొత్తం 42 అల్ప్రాజోలం కేసులు నమోదు చేశాం
- సెల్‌ఫోన్‌ల రికవరీలో రాష్ట్రంలోనే కామారెడ్డి ప్రథమం
- జిల్లాలో నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం
- 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో జిల్లా ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): 'జిల్లాలో బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాకు పోలీసుశాఖ తరఫున అడ్డుకట్టవేశాం. సంవత్సర కాలంలోనే 190కిపైగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయడంతో పాటు నిందితులపై కేసు నమోదు చేయడం జరిగింది. ఇలా నాలుగేళ్లలో 318 అక్రమ ఇసుక రవాణా కేసులు నమోదు చేశాం' అని జిల్లా ఎస్పీ సింధూశర్మ తెలిపారు. శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఎస్పీ జిల్లాలోని నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలపై అవగాహన, మత్తు పదార్థాల నిర్మూలనలాంటి అంశాలపై వివరించారు. జిల్లా వ్యాప్తంగా నేరాలను నియంత్రించేందుకు జిల్లా పోలీసుశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందని నిఘా విభాగాలను పటిష్టం చేశామని స్పష్టం చేశారు. అంతేకాకుండా భూ కబ్జాలు, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో శాంతిభద్రతలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్పీ: జిల్లాలో శాంతిభద్రతలు అదుపులోనే ఉన్నాయి. అన్నివర్గాల ప్రజల సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఏ చిన్న సమస్యను కూడా వివాదస్పదం చేయకుండా ఇరువర్గాలతో సంప్రదింపులు జరుపుతూ సమస్యను పరిష్కరించేందుకు పోలీసు శాఖ కృషిచేస్తుంది. శాంతి భద్రతలకు విఘాతం కలిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించాం. నేరచరిత్ర ఉన్న వారిపై నిఘా పెట్టి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: సంవత్సర కాలంలో జిల్లాలో ఎన్ని కేసులు నమోదయ్యాయి?

ఎస్పీ: జిల్లాలో ఈ సంవత్సర కాలంలో ఇప్పటివరకు 4547 కేసులు నమోదయ్యాయి. గతంతో పోలిస్తే ఈసారి కేసుల సంఖ్య ఎక్కువే పెరిగాయి. కేసులు నమోదు చేయడంతో పాటు వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. ఇప్పటివరకు చాలా కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయం చేశాం. పోలీసులకు వచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తు కేసులు నమోదుచేస్తున్నాం. 1394 కేసులను ఇప్పటివరకు పరిష్కరించాం

ఆంధ్రజ్యోతి: రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎస్పీ: జిల్లాలో జాతీయ రహదారులనందున ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయి. దీంతో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఈ సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 400లకు పైగా రోడ్డు ప్రమాదాలు జరుగగా.. ఇందులో 230 మంది మృతి చెందారు. అలాగే 401 మంది గాయాల పాలయ్యారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రధానంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం బ్రాండ్ అంబాసిడర్‌లుగా విద్యార్థులను నియమిస్తున్నాం. జిల్లాలోని 61 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 10 వేల మంది విద్యార్థులను ఎంపిక చేయనున్నాం. అదేవిధంగా కామారెడ్డి పట్టణంలోని 25 కళాశాలలో విద్యార్థులతో రోడ్డు ప్రమాదంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నాం. దీంతో పాటు సైబర్ సెఫ్టీ బ్రాండ్ అంబాసిడర్స్, ఉమెన్ సెఫ్టి బ్రాండ్ అంబాసిడర్‌లను సైతం త్వరలోనే ఏర్పాటు చేస్తాం.


మాట్లాడుతున్న ఎస్పీ సింధూశర్మ

ఆంధ్రజ్యోతి: మత్తుపదార్థాల నియంత్రణపై ఎలాంటి నిఘా పెడుతున్నారు?

ఎస్పీ: జిల్లాలో ఎక్కువగా కల్లులో కలిపే అల్ప్రాజోలం లాంటి మత్తుపదార్థాల వినియోగం ఉన్నట్లు తమ కేసుల ద్వారా తెలుస్తుంది. ఇటీవల కాలంలో అల్ప్రాజోలం లాంటి మత్తు పదార్థాలను సరాఫరా చేస్తున్న, విక్రయిస్తున్న వారిపై 42 కేసులు నమోదు చేశాం. రూ.లక్షల విలువ చేసే అల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నాం. అదేవిధంగా

మిగతా 8వ పేజీలో...



మేరా రేషన్.. ఫుల్ ఇన్ఫర్మేషన్!

- యాప్‌ను అందుబాటులోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం
- రేషన్ దుకాణాలు, సరుకుల వివరాల నమోదు
- లబ్ధిదారులు ఉన్నచోట్టే బియ్యం తీసుకునే వెసులుబాటు
- ఫిర్యాదులకు అవకాశం
- జిల్లాలో మొత్తం 2,53,293 రేషన్‌కార్డు లబ్ధిదారులు

కామారెడ్డి టౌన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం పంపిణీలో మరింత పారదర్శకత ఉండాలని భావించిన కేంద్ర ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. అరచేతిలో సమస్త సమాచారాన్ని అందించేందుకు 'మేరా రేషన్' యాప్‌ను రూపొందించింది. రేషన్ దుకాణాల ద్వారా ఇప్పటికీ పేదలకు ఉచిత బియ్యాన్ని అందిస్తున్నారు. రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ఇప్పటికే పలు చర్యలు తీసుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓటీపీ లేదా ఐరిస్ విధానం అమలు చేస్తోంది. తాజాగా మేరా రేషన్ యాప్‌ను సైతం అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా మనం సరుకులు తీసుకోకున్న తీసుకున్నట్లు చూపితే ఫిర్యాదు సైతం అందులోనే చేసే అవకాశం ఉంటుంది.

వన్ నేషన్.. వన్ రేషన్

జిల్లాలో రేషన్ దుకాణాలు 578 ఉన్నాయి.ఇందులో 2లక్షల 53 వేల 293 మంది రేషన్‌కార్డు లబ్ధిదారులు ఉన్నారు. రేషన్ డీలర్లు నిర్వహిస్తున్న దుకాణాలకు ప్రతీనెల సరుకులు చేరుతాయి. అనంతరం వాటిని లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ చేస్తారు. ప్రస్తుతం ఓటీపీ, ఐరిస్ విధానం అమలులో ఉండడంతో లబ్ధిదారులు స్వయంగా వస్తేనే బియ్యం తీసుకునే వీలుంటుంది. ఉపాధి కోసం వివిధ పట్టణాల్లో ఉంటున్నవారు రేషన్ తీసుకునేందుకు వ్యయప్రయాసలు పడకూడదన్న ఉద్దేశంతో ఇప్పటికే వన్ నేషన్.. వన్ రేషన్ విధానాన్ని కేంద్రప్ర భుత్వం తీసుకు వచ్చింది. లబ్ధిదారులు తాము ఉన్న చోటే రేషన్ దుకాణంలో బియ్యం తీసుకునే వెసులుబాటు కల్పించింది. దీంతో పాటు ప్రస్తుతం 'మేరా రేషన్' యాప్ ద్వారా తమ ఇబ్బందులను ఫిర్యాదు రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుంది.

యాప్‌లో ఏం ఉంటాయి?

'మేరా రేషన్' యాప్‌లో సమీపంలోని రేషన్ దుకాణం, అందుబాటులో ఉన్న సరుకుల గురించి తెలుసుకోవచ్చు. కొత్త ప్రదేశానికి వెళ్లెవారికి ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. రేషన్ దుకాణం చిరునామా కోసం ఇతరులను అడగాల్సిన పని ఉండదు. రేషన్‌కార్డు ద్వారా ఇటీవల జరిపిన లావాదేవీల వివరాలు తెలుస్తాయి. గడిచిన 6 నెలల్లో ఏ సరుకులు తీసుకున్నారో? యాప్‌లో ఉంటాయి. ఒక వేళ లబ్ధిదారు సరుకులు తీసుకోకపోయిన తీసుకున్నట్లు చూపితే ఫిర్యాదు చేయవచ్చు. రేషన్ కార్డుకు ఆధార్ అనుసంధానమైంది లేనిది తెలుసుకోవచ్చు. కాకపోతే వెంటనే చేసుకోవచ్చు. ప్రస్తుత విధానంలో ఆధార్ అనుసంధానమైతేనే మొబైల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఏదైన దుకాణంలో డీలర్ సమయపాలన పాటించకపోయిన, అక్రమాలకు పాల్పడుతున్న యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. సలహాలు, సూచనలు ఇవ్వొచ్చు. ప్రస్తుతం హిందీ, ఇంగ్లీష్ భాషల్లో యాప్ సేవలు అందుబాటులో ఉండగా త్వరలోనే తెలుగులోను అందనున్నాయి.



డోంగ్లీ.. పేరుకే మండలం!!

- అందుబాటులో రెవెన్యూ శాఖ, వైద్య సేవలు మాత్రమే..
- ఇప్పటికీ ఏర్పాటు కాని పోలీసు స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం

7



ఇరుకు వంతెనలతో ఇబ్బందులు

● పట్టించుకోని అధికారులు ● ప్రారంభం కాని బ్రిడ్జిపనులు

కమ్మర్‌పల్లి, అక్టోబరు 3: మండలంలోని ఉప్లూర్ గ్రామ శివారులో ఏర్గట్ల వైపు వెళ్లే ప్రధాన రహదారిలో శ్రీరాంసాగర్ కాకతీయ కాలువ, రాజరాజేశ్వరనగర్(ఆర్ఆర్‌నగర్) గ్రామసమీపంలోని వంతెనలు ఇరుకుగా ఉండి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఈ రహదారి గుండా ఏర్గట్ల, తాళ్లరాంపూర్‌తో పాటు ఆదిలాబాద్ జిల్లా నిర్మల్, ఖానాపూర్, కరీంనగర్ జిల్లా ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి తదితర గ్రామాలకు రోజువారి ప్రయాణాలు సాగిస్తారు. కాగా ప్రతి శుక్రవారం తడ్‌పాకల్, దోంచందా, గుమ్మిర్యాల్, ఎర్దండి గంగస్నానాలకు భక్తులు రాకపోకలు సాగిస్తారు. కాకతీయకాలువపై బ్రిడ్జీ ఇరుకుగా ఉండడంతో వాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అదే రహదారిలో ఆర్ఆర్‌నగర్ గ్రామ సమీపంలో స్థానిక హనుమాన్ ఆలయవద్ద బ్రిడ్జీ ఇరుకుగా ఉండడంతోపాటు ప్రమాదకరమైన మలుపు ఉండడతంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి.

ముందుకు సాగని బ్రిడ్జి పనులు...

ఆర్ఆర్‌నగర్ గ్రామ సమీపంలో గల ఇరుకైన బ్రిడ్జిని వెడల్పుచేయు నిమిత్తం అప్పటి రోడ్లుభవనాల శాఖ మంత్రి ప్రస్తుత బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నాన్‌ప్లానింగ్ పథకంలో 1120 లక్షల రుపాయలు మంజూరి చేయించి 2 సెప్టెంబరు 2023 లో శంకుస్థాపన చేశారు. కాని టెండర్లు ఖరారైనప్పటికీ కాంట్రాక్టర్‌లు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభనికి నోచుకోలేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రెండు గ్రామల మధ్యఉన్న రెండు బ్రిడ్జీలను వెడల్పు చేయాలని స్థానికులు, రైతులు, వాహనాదారులు కోరుతున్నారు.



ఉప్లూర్ కాకతీయ కాలువపై ఇరుకుగా ఉన్న బ్రిడ్జి


ఇరుకుగా ఉన్న బ్రిడ్జి

మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని ధర్నా

కమ్మర్‌పల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : స్వామినాథన్ కమిషన్ సిఫార్సు లతో రైతులకు మద్దతు ధరలకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరుస్తు రైతులకు న్యా యం చేయాలని ఏఐకేఎస్ డిమాండ్ చేసింది. శుక్రవారం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టిం ది. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు సారాసురేష్ మాట్లాడుతూ ఎన్నికల హా మీలను విస్మరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని ఆరోపించారు. రైతులకు ఏకకాలంలో రెండులక్షల రుణమాఫీ చేయకపోవడంతో రైతు లు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని ఆరోపించారు.హామీలను నెరవేర్చకపోతే రైతు ఉద్యమాలు తప్పవన్నారు. సమావేశంలో ఏఐకేఎస్ మండల అధ్యక్షుడు ఊట్నూరు బాలయ్య, కార్యదర్శి అశోక్, బాలకిషన్, రాజేశ్వర్, వి.అశోక్, నర్సన్న పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

భీమ్‌గల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు అభివృద్ధి పనులకు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. శుక్రవారం మండలంలోని సంతోష్‌నగర్, సుదర్శన్‌నగర్ గ్రామపంచాయతీ కార్యాలయాలకు పట్టణ కేంద్రంలోని బంజార భవన్, ప్రహరీ నిర్మా ణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయంగా కేసీఆర్ ముందుకు వెళ్లాడని, ఇందులో భాగంగానే ప్రతీ మారుమూల గ్రామానికి డబుల్ రోడ్డు, తండాలకు గ్రామపంచాయతీ లుగా ఏర్పాటు చేసి అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ భగత్, నాయకులు రవి, గంగాధర్, శర్మనాయక్, లింగంనాయక్ ఉన్నారు.

జీపీ భవనాలు, షాదీఖానాను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఏర్గట్ల: మండల కేంద్రంలోని షాదీఖానా, దోంచంద, తాళ్ళరాంపూర్ గ్రామంలో జీపీ భవనాల ప్రారంభోత్సవంలో శుక్రవారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రంలో రూ. 15 లక్షలతో నిర్మించిన షాదీఖాన, తాళ్ళరాంపూర్ గ్రామంలో రూ 20 లక్షలతో, దోంచంద గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రారంబించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎను గందుల రాజాపూర్ణానందం, మాజీ ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం : ఏసీపీ


రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు

బోధన్‌రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతుందని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బోధన్ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూరల్ సీఐ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాతల నుంచి రెడ్‌బ్యాంక్ నిర్వాహకులు డాక్టర్ కావ్య ఆధ్వర్యంలో దాతల నుంచి రక్తం సేకరించారు. అనంతరం బోధన్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానం ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతుందని, రక్తదానం మహాప్రాణదానం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకట నారాయణ, రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్‌ఐలు మచ్చేందర్ రెడ్డి, వంశీకృష్ణ, సాయన్న, పట్టణ ప్రముఖులు ప్రదీప్ గుప్తా, దేవ గౌడ, డివిజన్ స్థాయి పోలీసులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి : తహసీల్దార్


గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

జక్రాన్‌పల్లి అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని జక్రాన్‌పల్లి తహసీల్దార్ కిరణ్మాయి అన్నారు. మండలంలోని మున్సిపల్ గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో మూడు రోజుల పాటు జరిగిన నిజామాబాద్; కామారెడ్డి ఉమ్మడి జిల్లా అండర్ -18 క్రీడా పోటీల్లో ముగింపు కార్య క్రమం శుక్రవారం రాత్రి జరిగింది.. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు తహసీల్దార్ కిరణ్మాయి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీవో శ్రీకార్, ఆర్మూర్, బాల్కొండ, మునిపల్లి, నిజామాబాద్ అర్బన్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు అనుష, సృజన, హైమవతి, స్వప్న, వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ

నవీపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచ, కోస్లీ, మిట్టాపూర్, మద్దేపల్లి, అబ్బాపూర్ (బీ), నందిగాం గ్రామాలలో శుక్రవారం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. యంచ మత్స్యకార సొసైటీ పరిధిలోని ఆయా గ్రామాలలోని చెరువులలో 4.45 లక్షల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి : చైర్మన్


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ హేమంత్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ వరిధాన్యాన్ని విక్రయించాలని పిప్రి సొసైటీ చైర్మన్ హేమంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలోని పీఏసీఎస్ పరిధిలోని మగ్గిడి, అమ్దాపూర్, పిప్రి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ గుండ లింగన్న, ఏఈవో నిశికాంత్, డైరెక్టర్‌లు మహేష్, సంతోష్, దేవారెడ్డి పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : రైతులు వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరలు పొందాలని చౌట్‌పల్లి సహకార సంఘం చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌట్‌పల్లి సహకార సంఘంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కమ్మర్‌పల్లి ఐకేపి అద్వర్యంలో మండలంలోని అమీర్‌నగర్, ఇనాయత్‌నగర్, కోనాపూర్, కొత్త చెరువుతాండా గ్రామాలలో కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చనతో కలిసి శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రాష్ట్రప్రభుత్వం రైతులకు మద్దతు ధరలు కల్పించే నిమిత్తంమే వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరలు పొందాలని అన్నారు. ఏగ్రేడ్‌కు 2320, బి గ్రేడ్‌కు 2300 చెల్లిస్తున్నట్ల తెలిపారు. ఈ అవకశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

భీమ్‌గల్ మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీలో చేరిక


కన్నె సురేందర్‌ను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

భీమ్‌గల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ చైర్మన్ కన్నెప్రేమలత భర్త, భీమ్‌గల్ మాజీఎంపీపీ కన్నె సురేందర్ శుక్రవారం హైదరాబాద్‌లోని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి నివాసంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కన్నెసురేందర్‌కు మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో భాగస్వామ్యంపై బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్‌కుమార్ నాయకత్వంలో పార్టీకి నిరంతరం సేవలందిస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడంతో సొంత గూటికి వచ్చి నట్టయిందని సురేందర్ అన్నారు. 2019లో బీఆర్ఎస్‌లో చేరగా ఒప్పందంలో భాగంగా ఆయన సతీమణి కన్నె ప్రేమలతకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి దక్కింది.

కాంగ్రెస్ పార్టీలో చేరిన మోర్తాడ్ మాజీఎంపీపీ


మాజీఎంపీపీకి కండువా వేస్తున్న ఎమ్మెల్యే

మోర్తాడ్: మోర్తాడ్ మాజీఎంపీపీ శివలింగు శ్రీనివాస్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాజీఎంపీపీ శివలింగు శ్రీనివాస్ కాంగ్రెస్ చేరగా కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివలింగు శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానన్నారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హందాన్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

రెంజల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను శుక్రవారం రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ మహ్మద్ బషీరోద్దీన్ సందర్శించారు. పాఠశాలలోని రికార్డులతో పాటు విద్యార్థులకు అందించే బోధన తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థినులు రాస్తున్న ఎఫ్ఏ పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులతో ఉపాధ్యాయుల బోధన తీరును అడిగి తెలుసుకున్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత నమోదు కావడంతో ప్రిన్సిపాల్ హర్షియా నజ్మాతో పాటు ఉపాధ్యాయులను అభినందించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ హర్షియా నజ్మా, ఉపాధ్యాయులు ఉన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అందజేత

రెంజల్, అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన గంగాధర్ గత కొన్ని రోజుల కింద తన సెల్‌ఫోన్‌ను పొగొట్టుకోవడంతో పోలీసులను ఆశ్రయించిన గంగాధర్‌కు రెంజల్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్‌ను ట్రేజ్ చేసి శుక్రవారం బాధితుడికి అందజేశారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి పోలీసులు అప్పగించడంతో పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాబురావు, కానిస్టేబుల్ గణేష్ ఉన్నారు.

రోడ్డును కాపాడాలని వినతి

భీమ్‌గల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పురాణిపేట్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో రోడ్డును అక్రమంగా కబ్జా చేసి చేపడుతున్న నిర్మాణాన్ని ఆపి రోడ్డును కాపాడాలని కోరుతూ కాలనీవాసులు శుక్రవారం తహసీల్దార్ మహమ్మద్‌షబ్బీర్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని పురాణిపేట్ గ్రామంలో 57, 58సర్వేనెంబర్ 1986సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఎస్సీలకు ప్లాట్లు కేటాయించి వీటికి రోడ్డును కూడా ఏర్పాటు చేసిందని కానీ ఇప్పుడు అట్టి రోడ్డును ఇదే కాలానికి చెందిన రంజాన్ అనే వ్యక్తి కబ్జా చేసి అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని ఈ విషయమై ఎన్ని సార్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోవడంలేదని తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. వినతిపత్రం అందించిన వాళ్ల ఎస్సీ కాలనీవాసులు ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని సంతోష్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు పని చేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, సంధ్యారాణి, భాగ్యలక్ష్మీలు బదిలీపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను మున్సిపల్ కౌన్సిలర్ ఖాందేశ్ సంగీత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మల లక్ష్మణ్, ఖాందేశ్ సత్యం, ఉపాధ్యాయులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కౌన్సిలర్ ఖాందేశ్ సంగీత

నవీపేట సబ్‌స్టేషన్‌లో కెపాసిటర్ బ్యాంక్ ప్రారంభం


కెపాసిటర్ బ్యాంక్‌ను ప్రారంబిస్తున్న ఏడీఈ తోట రాజశేఖర్

నవీపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నవీపేటలోని 33/11 సబ్ స్టేషన్‌లో శుక్రవారం 2ఎంవీఏఆర్ కెపాసిటర్ బ్యాంక్‌ను కన్‌స్ట్రషన్ ఏడీఈ తోట రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెపాసిటర్ బ్యాంక్ ఏర్పాటు ద్వారా సబ్ స్టేషన్ పరిధిలోని పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ల లోడ్ తగ్గడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడానికి వీలుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీపేట ఏడీఈ ప్రశాంత్ రెడ్డి, నిజామాబాద్ ఏడీఈ సుహాసిని, నవీపేట ఏఏఈ ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు వద్ద నగదు స్వాధీనం

బోధన్‌రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): సాలూర అంతర్‌రాష్ట్ర చెక్ పోస్టు వద్ద శుక్రవారం సాయంత్రం పోలీసులు రూ.లక్ష నగదు స్వాధీనం చేసుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా చెక్‌పోస్టు, అంతర్రాష్ట్ర బ్రిడ్జికి ఇరువైపులా పోలీసుల భారీ బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ నిర్వహిస్తున్నామన్నారు. బోధన్ నుంచి ఓ వ్యక్తి లక్ష రూపాయలు తీసుకుని మహారాష్ట్ర వైపు వెళ్తుండగా అతని వద్ద నుంచి లక్ష రూపాయలు లభ్యమవ్వడంతో స్వాధీనం చేసుకున్నామన్నారు. లక్ష రూపాయలకు సంబంధించి పూర్తివివరాలు తెలుపాలన్నారు. అప్పటి వరకు లక్ష రూపాయలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. మహారాష్ట్రలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలని రూ.50 వేలకు మించి డబ్బులు తీసుకువెళ్లవద్దని సూచించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం

ఆర్మూర్‌టౌన్ అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు కాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రమేష్ ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. దోమల ద్వారా సంభవించే మలేరియా, ఫైలేరియా, డెంగ్యు, చికెన్ గున్యలాంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో కృష్ణమూర్తి, సబ్‌యూనిట్ అధికారి సాయి, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, ఎఎన్ఎం రాజవ్వ, ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

లబ్ధిదారుడికి సీఎం సహాయనిధి చెక్కు అందజేత

మెండోర, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలో వెల్కటూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారుడు యెడను సాయిరెడ్డికి శుక్రవారం సీఎం సహాయనిధి చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. చెక్కును మంజూరు చేయించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్‌కు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోర రాజేంధర్, గ్రామ అధ్యక్షుడు సోం రవి, ముస్కు మహిపాల్, రెంజర్ల మాజీ సొసైటీచైర్మన్ గంగారెడ్డి, ప్రసాద్, సుమన్, సత్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుతు అంతరాయం

నవీపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని నవీపేట నవీపేట ఏఏఈ ఆనంద్ కుమార్ తెలిపారు. సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల్లో భాగంగా మధ్యాహ్నాం 3గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని ఆయన పేర్కొన్నారు.

సీఎంను కలిసిన గడుగు గంగాధర్


సీఎం, మంత్రితో గడుగు గంగాధర్

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యవసాయ, సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగుగంగాధర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో శుక్రవారం సీనియర్ నాయకులు సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా గడుగు గంగాధర్ సీఎం రేవంత్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు.

ఉమ్మెడ బ్రిడ్జి పైనుంచి దూకి వృద్ధుడి ఆత్మహత్య

నందిపేట, అక్టోబరు 25: మండలంలోని ఉమ్మెడ శివారులోని గోదావరి నదిపై ఉన్న బ్రిడ్జిపై నుంచి దూకి కండెల గడ్డం నర్సయ్య(78) అనే వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ఏ.హరిబాబు తెలిపారు. ఆర్మూర్ మండలం ఆలూర్ గ్రామానికి చెందిన గడ్డం నర్సయ్య గత కొన్ని సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్నాడని, ఆయనకు ఇద్దరు కుమారులున్నారని పోలీసులు చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతూ మనస్థాపం చెందిన నర్సయ్య ఈ నెల 24న ఇంట్లో నుంచి వెళ్ళి గోదావరి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు వివరించారు. కుటుంబ సభ్యులు, బంధువులు నర్సయ్యగురించి ఆరా తీయగా ఉమ్మెడ గోదావరి శివారులో ఒక వ్యక్తి శవం ఉన్నట్లు సమాచారం అందడంతో వెళ్ళి చూడగా ఇంటి మనిషేనని గుర్తించినట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతుని అల్లుడు మార శ్రీనివాస్ ఇచ్చిన పిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఏ.హరిబాబు తెలిపారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

కోటగిరి, అక్టోబరు25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన వార్డుసభ్యులు దుబాస్ మహేష్ భార్య గాయత్రి ఇటీవల మృతి చెందారు. ఆమె జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని రచ్చగల్లీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్లు, గ్లాసులను అందజేశారు. పాఠశాల విద్యార్థులతో పాటు అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాస్‌లు అందజేశారు. తన భార్య జ్ఞాపకార్థం విద్యార్థులకు మరింత సహకారం అందిస్తానన్నారు.

జాతరకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

వేల్పూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్ మండలంలోని లింబాద్రిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం, జాతర ఉత్సవాలకు హాజరుకావాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను పురోహితులు పార్థసారథి అందజేశారు. శుక్రవారం వేల్పూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో వేముల ప్రశాంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నవంబర్ 15వ తేదీన జరగనున్న లింబాద్రిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి, కళ్యాణోత్సవం, జాతర ఉత్సవాల్లో పాల్గొనాలని పురోహితులు పార్థసారథి ఆహ్వానపత్రికను అందజేశారు.

మహిళా సంఘాలకు 25 కోట్ల రుణాలు అందజేత

రెంజల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళల తోడ్పాటు కోసం మహిళా సంఘాల అభివృద్ధికి స్వయం సహాయక సంఘాల ద్వారా సాటాపూర్ క్లస్టర్ పరిధిలోని సాటాపూర్ ఎస్‌బీఐ బ్యాంకు ద్వారా 350సంఘాలకు గాను 25కోట్ల రూపాయల రుణాలు అందించడం జరిగిందని ఏపీఎం చిన్నయ్య అన్నారు. శుక్రవారం సాటాపూర్ క్లస్టర్ పరిధిలోని సాటాపూర్ ఎస్‌బీఐ బ్యాంకులో మహిళ సంఘాల ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఎస్ఎల్ఎన్ శాస్త్రి, ఫీల్డ్ ఆఫీసర్ నాగేంద్ర బాబు, సీసీలు రాజయ్య, సునీత, వీఏవోలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అన్ని రంగాలలో రాణించాలి

బోధన్‌రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా అన్ని రంగాలలో రాణించాలని ఐకేపీ ఏపీఎం వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం బోధన్‌లో బోధన్ మండల సమాఖ్య భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాల మహిళలు బ్యాంకు రుణాలను డిసెంబర్ వరకు వందశాతం పూర్తిగా చెల్లించాలన్నారు. మహిళ శక్తి కింద మహిళా సమాఖ్య నుంచి కోళ్లు, మదర్ యూనిట్ కింద నాగన్‌పల్లికి రూ.2లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన కలిగోట్ విద్యార్థులు

జక్రాన్‌పల్లి, అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి అండర్-17 వాలీబాల్ పోటీలకు కలిగోట్ విద్యార్థులు ఎన్.పూజ, కె.గంగోత్రి, పూర్వ విద్యార్థి ఎస్.మనిష్‌లు ఎంపికైనట్టు వ్యాయమ ఉపాధ్యాయుడు యాదగిరి, పాఠశాల హెచ్‌ఎం పురుషోత్తమచారి శుక్రవారం తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సువర్ణ, వీడీసీసభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

మెండోరలో స్మారక కబడ్డీ వాలీబాల్ పోటీలు

మెండోర, అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఈనెల 28, 29, 30తేదీల్లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో స్మారకకబడ్డీ, వాలీబాల్ పోటీల్లో జరుగుతున్నాయని టోర్నీ నిర్వాహకులు గుంటి నిశాంత్‌మాకూరి మహేష్, మాకూరి భూమేష్, గుంటి శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మాకూరి వినోద్, మాకూరి గుంటి రవి స్మారకార్థం కబడ్డీ పోటీలు నిర్వాహిస్తున్నట్టు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్‌లో మొదటి స్థానానికి రూ.15వేలు, రెండవ స్థానానికి రూ.7500 నగదు పారితోషికం ఉంటుందని పాల్గొనే జట్టుకు ఎంట్రీ ఫీజ్ లేదని మరిన్ని వివరాలకు 9951220892, 9542162416నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కార్మికుల వేతనాలు పెంచాలని వినతి

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. జీవో నెంబర్ 4 ప్రకారం మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ వేతనాలు 30శాతం పెంచడం జరిగిందని, పెరిగిన వేతనాలు జులై 2023నుంచి మాత్రమే చెల్లించడం జరిగిందని, ఈ విషయమై మున్సిపల్ ఛైర్‌పర్సన్ కమిషనర్‌తో విన్నవించగా పెరిగిన వేతనాలు, ఎరియల్స్ రుసుములో చెల్లించడానికి ఆమోదం తెలిపారు. కానీ ఒక నెల ఎరియల్స్ చెల్లించి, ఏడు నెలల ఎరియల్స్ చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఔట్‌సోర్సింగ్ అధికారుల పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఈ, పీఎఫ్ సకాలంలో చెల్లించాలని కోరారు.

ఆహార కల్తీ నియంత్రణ శాఖకు

ఇన్‌చార్జే దిక్కు!

- అధికారి బదిలీ అయి నాలుగు నెలలైనా ఇన్‌చార్జి అధికారే..
- ఆ శాఖలో రెగ్యులర్ ఉద్యోగులే లేరు
- కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్‌తోనే పనులు

ఫోకస్



సుభాష్‌నగర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆహార కల్తీ నియంత్రణ శాఖ ఉన్నా లేనట్టే కనిపిస్తోంది. గతంలో ఉన్న అధికారులు అడపాదడపా దాడులు చేసి చేతులు దులుపుకున్న ప్రస్తుతం ఆహార కల్తీ నియంత్రణ శాఖకు అధికారి లేకపోవడంతో ఆ శాఖ అనాధ అయ్యింది. ఏవైనా అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించాల్సి వస్తే అధికారులు, సిబ్బంది లేకపోవడంతో ఆ శాఖకు ఇబ్బందిగా మారింది. గతంలో ఉన్న అధికారి టి.నాయక్ జూలైలో బదిలీ కావడంతో అప్పటి నుంచి ఆ శాఖకు హైదరాబాద్ నుంచి ఓ అధికారిని ఇన్‌చార్జిగా నియమించారు. ఆయనను నియమించిన నాటి నుంచి అడపా దడపా నిజామాబాద్‌కు వచ్చి వెళ్లిన ఎక్కడా తనిఖీలు చేసిన సందర్భాలు కనిపించలేదు. కొన్ని రోజుల క్రితం రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ అధికారులు కొన్ని హోటళ్ల ఫిర్యాదు తో నిజామాబాద్ వచ్చి ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లాలో ఆ శాఖకు సంబంధించిన అధికారులు, సిబ్బంది లేకపోవడంతో రాష్ట్ర కార్యాయం నుంచి నేరుగా వచ్చి దాడులు నిర్వహించారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన తార్యా నాయక్ నాలుగు నెలల క్రితం బదిలీ అయినా రెండు నెలల పాటు ఎవరిని నియమించలేదు. రెండు నెలల అనంతరం మరో ఇన్‌చార్జిని నియమించారు. గతంలో ఉన్న అధికారికి సుమారు 10జిల్లాలకు ఇన్‌చార్జిగా ఉండేవారు. ఎప్పుడు ఎక్కడ ఉంటారో తెలిసే పరిస్థితి ఉండేదికాదు.

• ఇటీవలే ఇన్‌చార్జి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నియామకం

గతంలో ఉన్న అధికారి బదిలీ అయి నాలుగు నెలల అనంతరం ఇన్‌చార్జి ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా రెండునెలల క్రితం వాసురాంను నియమించారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఈ జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు ఇన్‌చార్జిగా ఉండటంతో ప్రస్తుతం ఉన్న అధికారికి సైతం నిజామాబాద్ జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు ఇంచార్జిగా ఉన్నారు. దీంతో నిజామాబాద్ జిల్లాకు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. కనీసం ఫోన్ నెంబర్ కూడా సిబ్బందిని అడిగితే తమ వద్ద లేదని సమాధానం చెబుతున్నారు. కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డును కూడా ఏర్పాటు చేయలేదు. ఫిర్యాదుల కోసం నెంబర్ అడిగిన సిబ్బంది తమ వద్ద నెంబర్ లేదనే సమాధానం వస్తోంది. అధికారికి సంబంధించిన ఏ సమాచారమూ సిబ్బంది కార్యాలయంలో చెప్పడం లేదు.

• కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్‌లతోనే పనులు

ఆహార కల్తీ నియంత్రణ శాఖ జిల్లా కార్యాలయంలో సిబ్బంది లేరు. ఉన్న సిబ్బంది సైతం గతంలో ప్రైవేటుగా నియమించుకున్న సిబ్బంది మాత్రమే ఉన్నారు. ఒక్క సిబ్బంది మాత్రమే ప్రభుత్వం నియమించిన ఉద్యోగి ఉన్నారు. మిగతా వారంతా ప్రైవేటుగా కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ద్వారా నియమించుకున్న వారే పనులు చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం కల్తీ కోవాపై ఫిర్యాదు మేరకు అక్కడున్న డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు అధికారుల్లాగా వచ్చి సాంపిళ్లను సేకరించారు. దీంతో ఆహార కల్తీ నియంత్రణ శాఖలో సిబ్బంది పరిస్థితి ఏంటో అర్థమవుతోంది. ఇప్పటికైనా ఆ శాఖలో సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

పేరుకే మండలం

- అందుబాటులో రెవెన్యూ, వైద్య సేవలు మాత్రమే
- డోంగ్లిలో నేటికీ ఏర్పాటుకాని పోలీస్‌స్టేషన్, ఎంపీడీవో కార్యాలయాలు

ఆంధ్రజ్యోతి విజిట్



రైతు వేదికలో కొనసాగుతున్న డోంగ్లి తహసీల్దార్ కార్యాలయం

మద్నూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పరిపాలనా సౌలభ్యం పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా మండలంగా డోంగ్లి ఏర్పాటు చేసింది. వాటి ఏర్పాటు కోసం అధికారిక ప్రక్రియ అంతా పూర్తి చేసి గెజిట్ కూడా విడుదల చేశారు. మంజూరైన మండలంలో తహసీల్దార్ కార్యాలయం, రైతు వేదికలు ప్రారంభించారు. ముందు నుంచి ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉమ్మడి మద్నూర్ మండల రోగులకు సేవలందిస్తోంది. రెండు సంవత్సరాల క్రితం డోంగ్లి మండలాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ఆయా కార్యాలయాల ఏర్పాటులో అడుగులు మాత్రం ముందుకు పడటం లేదు. మండల పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లు ఏర్పాటు కాకపోవడంతో ప్రజలు ఆ సేవల కోసం పాత మండలమైన మద్నూర్ వెళ్లాల్సిన వస్తోంది. గత ప్రభుత్వం 2016లో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్‌లో, మండలాలు, పంచాయతీలను ఏర్పాటు చేసింది. అప్పుడు ఏర్పాటు చేసిన మండాలు డివిజన్లు జిల్లాలో అన్ని విభాగాలకు సంబంధించిన కార్యాలయాలు ఏర్పాటు కాలేకపోయాయి. గత రెండు సంవత్సరాల క్రితం డోంగ్లి కొత్త మండలంగా ఏర్పాటు చేసింది. ప్రజల నుంచి డిమాండ్ రావడంతో అప్పటి ప్రజా ప్రతినిధులు ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం కొత్త మండలం ప్రకటించింది. కాని కార్యాలయాలు లేక పాత మండలానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని డోంగ్లి మండల పరిధిలోని 13 గ్రామ పంచాయితీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

• తహసీల్దార్ కార్యాలయం మాత్రమే

గత రెండు సంవత్సరాల క్రితం మద్నూర్ మండలంలో ఉన్నటువంటి డోంగ్లి గ్రామాన్ని వేరు చేసి డోంగ్లి మండలంగా ఏర్పాటు చేశారు. కార్యాలయాలకు స్థలాలు లేకపోవడంతో అద్దె భవనాలు దొరకకపోవడం వల్లనే ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయం రైతు వేదికలో కొనసాగుతోంది. ఆ కార్యాలయంలో భూములు రిజిస్ట్రేషన్‌లు అవసరమైన కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం వంటి పనులు జరుగుతున్నాయి. సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ఉపాధి వంటి పనులకు సంబంధించిన మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు కాకపోవడంతో కొత్త మండలం ప్రజలు పాత మండల కేంద్రానికి వెళ్లాల్సి వస్తుంది. కొత్త మండలం ఏర్పాటుతో పాలన తమకు దగ్గర అయిందని మురిసిపోయిన ప్రజలు పోలీస్‌స్టేషన్ గాని మండల పరిషత్ కార్యాలయం గాని ఏర్పాటు కాకపోవడంతో నిరాశ చెందుతున్నారు. ఆయా సేవల కోసం మద్నూర్ మండల కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యవస్థలో రెవెన్యూకు సంబంధించిన తహసీల్దార్ కార్యాలయం, అభివృద్ధి సంక్షేమ కార్యాలయాలకు సంబంధించిన మండల పరిషత్ కార్యాలయం, శాంతి భద్రతలకు సంబంధించిన పోలీస్‌స్టేషన్, పాఠశాలలకు సంబంధించిన విద్యావనరుల కేంద్రాలు ఉంటాయి. వీటికి అనుబంధంగా మండల వ్యవసాయ అధికారి, మండల విద్యుత్ అధికారి నీటి పారుదల, పంచాయితీరాజ్, తాగునీటి పర్యవేక్షణకు సంబంధించిన గ్రామీణ నీటి సరఫరా విభాగం ఉంటాయి. కాని కొత్త మండలంలో రెవెన్యూ సేవలు, వైద్య సేవలు మాత్రమే అందుతున్నాయి. మిగతా సేవలు మాత్రం అందడం లేదు. రాబోయే గ్రామ పంచాయతీ మండల పరిషత్ ఎన్నికలు ఉమ్మడి మండలంగా నిర్వహిస్తారా? విడిగా చేపడతారా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆయా శాఖల కార్యాలయాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంకా పాత పేర్లే!

- కార్యాలయాల బోర్డుపై నేటికీ మారని జిల్లా పేరు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- జిల్లాలు ఏర్పాటై ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని సంబంధిత శాఖలు

జర దేఖో!!



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గిడ్డంగిపై మండలం, జిల్లా పేర్లు మార్చని దృశ్యం



ముత్యంపేట బస్టాండ్‌కు జిల్లా నిజామాబాద్‌గా కన్పిస్తున్న దృశ్యం

దోమకొండ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి):తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. గత ప్రభుత్వం ప్రజలకు పాలన సౌకార్యం కోసం కొత్త జిల్లాలను సైతం ఏర్పాటు చేసి అందులో కొత్త మండలాలలను ప్రకటించారు. బీబీపేట మండలం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న అధికారులలో మాత్రం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కన్పింస్తోంది. బీబీపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ గిడ్డంగి బోర్డుపై మండలం దోమకొండ జిల్లా నిజామాబాద్ అని రాసి ఉంది. కొత్త మండలాలలో భాగంగా బీబీపేట మండలం ఏర్పడినా ఇప్పటి వరకు బీబీపేట మండలం, కామారెడ్డి జిల్లా అని బోర్డుపై రాయించకపోవడంతో అక్కడికి వచ్చిన రైతులు సంబంధిత అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. గిడ్డంగిలో విత్తనాలు, ఎరువులను తనిఖీ చేసే అధికారులు బోర్డు వైపు చూడటం లేదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. గిడ్డంగి పక్కనే తహసీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, పీఏసీఎస్ కార్యాలయాలు ఉండటంతో ప్రతి రోజు అటు వైపు వందల మంది వస్తూ వెళ్తూ ఉంటారు.బోర్డుపై మండలం, జిల్లా పేరు మార్చకపోవడంతో అధికారులు విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేక డుమ్మా కొడుతున్నారో అని అక్కడికి వచ్చి వేళ్లే వారు చర్చించుకుంటున్నారు.

ముత్యంపేట లో..

మండలంలోని ముత్యంపేట గ్రామంలోని ఆర్టీసీ బస్టాప్ వద్ద పాత పేర్లే కనబడుతూ ఉన్నాయి. జిల్లాలు వేరే అయినప్పటీకి పాత జిల్లాల పేర్లే ఉన్నాయంటే సంబంధిత శాఖ వారు ఎంత చక్కగా విధులు నిర్వహిస్తున్నారో తెలుస్తోందని పలువురు ముచ్చటిస్తున్నారు.కామారెడ్డి జిల్లా ఏర్పాటై యేండ్లు గడుస్తున్న బస్టాప్ బోర్డుపై పేరును మార్చడం లేదంటే వారి పనితీరు ఎలా ఎందో అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరి వారి రికార్డుల్లోనైన జిల్లాల పేరు మార్చారో లేదో.. ఉన్నాతాధికారులు తనిఖీలు చేసి బోర్డులపై కొత్త జిల్లా, మండలం పేరును రాయించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాలకు నిలయాలుగా స్పీడ్ బ్రేకర్లు

- మోడల్ పాఠశాల మూలములపు వద్ద స్పీడ్ బ్రేకర్లు
- తరుచూ ప్రమాదాలకు కారణమవుతున్నవైనం

నవీపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇష్టారీతిన పలుచోట్ల వేసిన స్పీడ్ బ్రేకర్లు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల మూలమలుపు వద్ద ఉన్న స్పీడ్ బ్రేకర్లు తరుచూ ప్రమాదాలకు కారణమవుతోంది. జానకంపేట, నవీపేట నాలుగు లైన్ల రహదారిపై గతంలో ఆర్‌అండ్‌బీ అధికారులు స్పీడ్ బ్రేకర్‌లను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో తరుచూ రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొంటూ గతంలో లింగమయ్య గుట్ట కాలనీవాసులతోపాటు మోడల్ పాఠశాల విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. దీంతో మోడల్ పాఠశాల మూలమలుపు వద్ద ప్రధాన రహదారిపై స్పీడ్‌బ్రేకర్లను ఏర్పాటు చేశారు. దీంతో మూల మలుపు వద్ద ప్రమాదాలు తగ్గగా స్పీడ్ బ్రేకర్‌లను గమనించక ప్రధాన రహదారిపై వస్తున్న వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ స్పీడ్‌బ్రేకర్ ప్రాంతంలో తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరగడంతో పలువురు గాయాలపాలైన సందర్భాలు ఉన్నాయి. గురువారం సాయంత్రం జానకంపేట నుంచి నవీపేట వైపు వస్తున్న కారు డ్రైవర్ స్పీడ్ బ్రేకర్‌లను దగ్గరికి వచ్చేవరకు గమనించలేదు. ఒక్కసారిగా చూసి సడన్‌బ్రేక్ వేయడంతో కారు వెనుక వస్తున్న ద్విచక్ర వాహనదారుడు కారును వెనుక నుంచి ఢీకొన్నాడు. కారు వెనుక వైపు అద్దం పగిలిపోవడంతో పాటు ద్విచక్ర వాహనదారుడు తీవ్ర గాయాలపాలైన విషయం విధితమే. వెంటనే ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్ ఉన్న ప్రాంతంలో బ్లాక్ అండ్ వైట్ రంగులతో చిహ్నాలను ఏర్పాటు చేయడంతోపాటు సూచిక బోర్డులు, రేడియం గుర్తులను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే స్పీడ్ బ్రేకర్ షోల్డర్ భాగం వంపుగా ఉన్నందున ఈ ప్రాంతంలో మొరంతో చదును చేయాలని వారు కోరుతున్నారు.

స్పందించండి



నవీపేటలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు



వంపుగా ఉన్న స్పీడ్‌బ్రేకర్

స్పీడ్ బ్రేకర్ల వద్ద గుర్తింపు చిహ్నాలు ఏర్పాటు చేస్తాం

• రఘువీర్, ఆర్ అండ్ బీ ఏఈ, నవీపేట

నవీపేట మోడల్ పాఠశాల మూలమలుపు వద్ద జానకంపేట, నవీపేట ప్రధాన రహదారిపై ఉన్న స్పీడ్ బ్రేకర్ల వద్ద ఇటీవల తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న మాట నిజమే. స్పీడ్ బ్రేకర్‌లను గుర్తించే విధంగా బ్లాక్ అండ్ వైట్ రంగులతో గుర్తులను ఏర్పాటు చేస్తాం. అలాగే రేడియంతో కూడిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటాం.

ఫొటో న్యూస్



నగరంలో మొత్తం రోడ్డును ఆక్రమించిన ఆటోలు



టాప్ నెంబర్ లేని ఆటో



నిబంధనలు పాటించరా!?



పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకున్న వెళ్తున్న ఆటో

నగరంలో ఆటోవాలాల ఆగడాలు మితిమీరుతున్నాయి. నగరంలో ఏ మూల చూసినా ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించకుండానే సాగిపోతూ తరుచూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. చాలా ఆటోలకు టాప్ నెంబర్లు ఉండటం లేదు. సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోలకు పోలీసులు నెంబర్ కేటాయించినా టాప్‌పై రాసుకోవడం లేదు. ఆటో వెనుకవైపు పారదర్శక పరద ఉండాల్సి ఉన్నా అమలు చేయడం లేదు. ప్రైవేటు సంస్థలు, షాపులకు సంబంధించిన అడ్వటైజ్‌మెంట్ స్టిక్కర్‌లను అతికిస్తున్నారు. నగరంలోని బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి గేటు వద్ద రోడ్లపైనే ఆటోలు నిలిపి వాహనదారులకు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని నిబంధనలను గాలికొదిలేస్తున్నారు. మరి కొందరు ఆటో సీటు కింద సౌండ్ బాక్సులు ఏర్పాటు చేసుకొని శబ్దకాలుష్యం చేస్తున్నారు. పోలీసులు వీటిని గమనిస్తున్నా అరికట్టలేకపోతున్నారు.

• (ఆంధ్రజ్యోతి, నిజామాబాద్ స్టాఫ్ ఫొటోగ్రాఫర్)



బస్టాండ్ వద్ద రోడ్డుపైనే నిలిపిన ఆటోలు

నెంబర్ లేకుండానే రోడ్డుపై నడుస్తున్న ఆటో

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డీఆర్‌డీవో



లింగంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీఆర్‌డీవో

లింగంపేట, అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి): లింగంపేట మండల కేంద్రంలో శుక్ర వారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్‌డీవో సురెందర్ పరిశీలించారు. త్వరలోనే తూ కం ప్రారంభమవుతుందని ఆయన రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని వైకుంఠ ధామం, కాంపోస్టు షెడ్‌ను తనిఖీ చేసి పారి శుధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీపీవో మలహరి, పంచా యతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, ఏపీఎం శ్రీనివాస్‌లు ఉన్నారు.

కరక్‌వాడిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



కరక్‌వాడిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గాంధారి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): గాంధారి మండలంలోని కరక్‌వాడి గ్రామంలో శుక్రవారం అడిషనల్ డీఆర్డీవో మురళీకృష్ణ వరి కొనుగోలు కేంద్రా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పా టు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. గాంధారి మండలం కరక్‌వాడి, మేడిపల్లి గ్రామాల్లో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ వరికి ప్రభుత్వం మంచి గిట్టుబాటు ధర ఇస్తుందని అ న్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులను కోరారు. మేడిపల్లి గ్రా మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేష్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రైతు కొనుగోలు కేంద్రాల ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతుల కోసమే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాయన్నారు. రైతు మద్దతు ధరకోసమే ప్రభుత్వం పనిచేస్తుందని ప్రతిరైతు కొనుగోలు కేంద్రాలను నియమించుకుని మద్దతు ధర పొందాలన్నారు. సన్నరకం వడ్లకు 500 బోనస్ ప్రభుత్వం రైతులకు ఇ స్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీకృష్ణ, మార్కెటింగ్ డీపీఎం రమేష్, ఏపీఎం గంగారాజు, గ్రామసంఘం అధ్యక్షురాలు సాయవ్వ, సీసీ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు గురై ఇంటర్ విద్యార్థి మృతి

నాగిరెడ్డిపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపాల్ పేట్ గ్రా మానికి చెందిన ఇంటర్ విద్యార్థి పోసన్నగారి కృష్ణ (17) గురువారం రాత్రి పాముకాటుకు గురై మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గోపాల్‌పేట్ గ్రామానికి చెందిన పోసన్నగారి కృష్ణ మండల కేంద్రంలోని సి ద్ధార్థ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపీసీ ద్వితీయ సంవత్సరం వి ద్యను అభ్యసిస్తున్నాడు. గురువారం రాత్రి తన కుటుంబ సభ్యులతో భోజనం చేసిన అనంతరం నిద్రిస్తుండగా, అతనికి అర్ధరాత్రి సమయంలో పాము కాటే సింది. దీంతో తల్లిదండ్రులకు పాముకాటు వేసిందని చెప్పడంతో హుటాహుటి న ప్రథమ చికిత్స కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీ సుకెళ్లగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు మెదక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థాని కులు తెలిపారు. కుమారుడు మరణించడంతో తల్లిదండ్రులు కన్నీరు ము న్నీరుగా రోదించారు. అందరితో కలిసి మెలిసి ఉండే కృష్ణ పాము కాటు వల్ల మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

సదాశివనగర్,అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని యాచారం తండా కు చెందిన మలోత్ అనిల్(23) విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు ఎస్సై రంజిత్ తెలిపారు. శుక్రవారం రాత్రి మంచంతో నిద్రపోతూ ప్రమాదవశాత్తు తన కాలుకు కరెంట్ వైర్ తగలగా, విద్యుదాఘాతానికి చనిపోయినట్లు తెలి పారు. కుటుంబసభ్యులు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ ప్రా రంభించామని తెలిపారు.

ఎల్లారెడ్డిలో వ్యక్తి..

ఎల్లారెడ్డి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎల్లారెడ్డిలో చోటు చేసుకుంది. ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అజామాబాద్ గ్రామ శివారులో తౌ ర్యనాయక్ పొలంలో హార్వెస్టర్‌తో పొలం కోస్తుండగా హార్వెస్టర్‌పై ఉన్న యువ రాజు (24) అనే వ్యక్తికి ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా ఉన్న వైర్లు తగల డంతో యువ రాజు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు కర్ణా టక రాష్ట్రానికి చెందిన వ్యక్తి. ఆయన భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

ఉరేసుకుని యువకుడు..

రాజంపేట, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని షేర్‌శంకర్ తండా గ్రామంలో ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పుష్ప రాజ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం సమయంలో గ్రామానికి చెందిన కా ట్రోత్ శ్రీనివాస్(26) అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చే సుకున్నట్లు తెలిపారు.

చెరువులో పడి మహిళ..

రాజంపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండాపూర్ గ్రా మానికి చెందిన నీరడి చంద్రవ్వ (50) గ్రామంలోని మామిడి చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 22న రాత్రి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటినుంచి వెళ్లిపోయి తిరిగి రాకపోవడంతో తన అమ్మ వాళ్లింటికి వెళ్లి ఉంటుందని కుటుంబస భ్యులు భావించి ఉండగా అమ్మగారింటికి కూడా వెళ్లలేదని అని తెలియడంతో బంధువుల ఇండ్లలో వెతుకుతున్న సమయంలో శుక్రవారం మామిడి చెరు వులో స్థానికుల సమాచారంతో మృతదేహం కనిపించడంతో కుటుంబసభ్యులు నిర్ధారించడంతో మృతురాలి భర్త కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో



నాగిరెడ్డిపేటలో రాస్తారోకో చేస్తున్న రైతులు

నాగిరెడ్డిపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే వరి కొ నుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవా రం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో రైతులు రాస్తారోకో చేశారు. స్థానిక మాజీ జడ్పీటీసీ మ నోహర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాజ్‌దాస్‌ల ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలో హైదరాబాద్ - బో దన్ ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లోని ధాన్యం కొ నుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని తీసు కొచ్చి సుమారు 25 రోజులవుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవాలు చేసి నా, ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు జరపడం లేదని వారు ఆవేదన వ్య క్తం చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కు మండలంలోని వివిధ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయి రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లిం దని వారు తెలిపారు. బొల్లారం ధాన్యం కొను గోలు కేంద్రం వద్ద పిడుగు పాటుకు గురై బొ ల్లారం గ్రామానికి చెందిన యువ రైతు మంద వెంకటేష్ మృతి చెందాడని వారు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు వెంటనే జరుపుతామని అ ధికారులు, నాయకులు చెబుతున్నా కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని తీసు కొచ్చి 20 రోజులు గడిచినా అధికారుల్లో ఎలాంటి చల నం లేదని వారు ఆరోపించారు. ధాన్యం కొను గోళ్లను వెంటనే ప్రభుత్వం చేపట్టక పోతే రైతు లతో కలిసి మండలంలో తిరిగి ఆందోళన చే స్తామని వారు హెచ్చరించారు. రైతులు రాస్తా రోకో చేస్తున్న సమాచారం తెలు సుకున్న స్థాని క ఎస్సై మల్లారెడ్డి సంఘటన స్థలానికి చేరు కుని నాయకులకు, రైతులకు నచ్చజెప్పి రాస్తా రోకోను విరమింపజేశారు. అనం తరం రైతులు స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాజ్ దాస్, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్య క్షుడు కృష్ణ పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

- అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

తాడ్వాయి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): త్వ రలో చేపట్టనున్న కుల గణన సర్వేను పంచా యతీ కార్యదర్శులు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నా రు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధికారుల తో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అ నంతరం మాట్లాడుతూ పంచాయతీ కార్య దర్శులకు, అధికారులకు పలు సూచనలు, సల హాలు ఇచ్చారు. ప్రతీ ఇంటికి వెళ్లి సామాజిక ఆర్థిక స్థితిగతులపై సర్వే చేపట్టాలన్నారు. మం డలంలో మొత్తం 24 హైబేషన్‌గా విభజించి నట్లు తెలిపారు. ఇందులో 18 గ్రామ పంచా యతీలు రెండు రెవెన్యూ గ్రామాలు రెండు తండాలు కలిపి మొత్తం 24 ఉన్నట్లు తెలి పారు. దీనికి 72 బ్లాక్‌లుగా విభజించారు. 150 కుటుంబాలకు ఒక అధికారి పని చేయాలని అన్నారు. పది బ్లాక్‌లకు ఒక సూపర్ వైజర్‌ను ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు. అంతే కాకుండా గ్రామాల్లోని సహాయక సిబ్బంది, ఆశలు, అంగన్‌వాడీలను కూడా ఉపయోగిం చుకోవాలని సూచించారు. జిల్లాలోనే తాడ్వాయి మొదటి స్థానంలో ఉంచాలని అధికారులను సూచిం చారు. గ్రామాల్లో కులగణన నిర్వ హించే సిబ్బందిని ముందుగానే నియమించు కోవాలన్నారు. త్వరలో పూర్తిస్థాయిలో మార్గ దర్శకాలు వస్తాయని అందరూ సిద్దంగా ఉం డాలని అధికారులకు సూచించారు. ఇందులో మండల ప్రత్యేక అధికారి రాజారాం, తహసీ ల్దార్ రహీముద్దీన్, ఎంపీడీవో సయ్యద్ సాజీద్ అలీ, ఎంపీవో సబితారెడ్డి, ఆయా గ్రామాల పం చాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.. తూకం వేయడం మరిచారు



ఆరబోసిన వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సదాశివనగర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వరి కొను గోలు కేంద్రాలు తూకం వేయక వెల వెలబోతున్నాయని రైతులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల కోరి క మేరకు శుక్రవారం సదాశివనగర్ బీఆర్ఎస్ నాయకులు పలు కొను గోలు కేంద్రాలకు వెళ్లి అక్కడి పరిస్థి తులను రైతులతో చర్చించారు. జిల్లా యంత్రాంగం కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరాబాదరగా వారం రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న ట్లు కొబ్బరికాయాలు కొట్టి ఫోటోలు దిగినప్ప టికి ఇంతవలరకు ఎక్కడ కూడా వడ్లను తర లించకపోగా కనీసం తూకం కూడా వేయడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిం దని పలువురు ఆందోళన వ్యక్తం చేశా రు. వరికోసి వడ్లను సెంటర్‌కు తరలిం చి పదిరోజుల అవుతున్నా ఇంతవరకు కొనుగోలు చేయకపోగా మరో వైపు అ కాల వర్షాలు వచ్చే అవకాశం ఉండడం తో రైతులు భయాందోళనకు గురవుతు న్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ప్రభుత్వ పెద్దలు వడ్లను వెంటనే కొను గోలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాజేశ్వ ర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ కమలాక ర్‌రావు, సదాశివనగర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సాయాగౌడ్ తదిత రులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వానికి విశేష స్పందన



లింగంపేటలో సభ్యత్వం చేయిస్తున్న నాయకులు

లింగంపేట, అక్టోబర్ 25 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలో బీజేపీ సభ్యత్వానికి విశేషస్పందన ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నీలం చిన్న రాజు అన్నారు. ఆయన శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వాన్ని చేపట్టారు. మండలంలోని ప్రతీ గ్రామంలో బీజేపీ సభ్యత్వానికి మంచి స్పందన ఉందని ఆయన తెలియజేశారు. మండలంలో 10వేల సభత్వాన్ని నమోదు చేయాలని మండల నా యకులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవీం దర్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు దత్తు రాంలు, మండల ప్రధాన కార్యదర్శి రాంచందర్, నవీన్, ఉదయ్‌లతో పాటు నాయకులు ఉన్నారు.

పెద్దకొడప్‌గల్: మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ సభ్యత్వ న మోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగరాం మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంగా భారతీయ జనతా పార్టీలో సభ్యత్వాలు ఉన్నాయని, అధిష్టానం ఆదేశాల మేరకు జుక్కల్ నియోజకవర్గ వ్యాప్తంగా సభ్యత్వ నమోదు ప్రక్రియ చేస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు స్వామి యాదవ్, ఓబీసీ రాష్ట్ర ప్రతినిధి వెంకట్, మండల నాయకులు సుబాష్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీకి ఎంపికైన విద్యార్థి



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి

భిక్కనూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థి అనుదీప్ రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ ఎం శ్రీనాథ్, పీడీ నరసింహరెడ్డి గురువారం తెలిపారు. నవంబరు 1 నుంచి 3 వరకు తొర్రూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో అనుదీప్ పాల్గొనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన అనుదీప్‌ను పాఠ శాల సిబ్బంది అభినందించారు.

రుణమాఫీ వివరాలు తెలపండి

దోమకొండ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కెన రా బ్యాంకులో ప్రభుత్వం 3విడతల్లో రైతులకు మాఫీ చేసిన వివరాల ను తెలియజేయాలని శుక్రవారం యువసేన - 97 అసోసియేషన్ దో మకొండ సభ్యులు మేనేజర్‌ను సమాచార హక్కు చట్టం ద్వారా కోరా రు. 20 24లో ప్రభుత్వం రుణమాఫీ చేయగా మాఫీ కాని ఖాతాలు ఏ యే కారణాల చేత కాలేదో తెలియజేస్తూ రాతపూర్వకంగా ఇవ్వాలని వి నతిపత్రంలో కోరారు.

జిల్లా సహకార అధికారికి హైకోర్టు తీర్పు కాపీల అందజేత



జిల్లా అధికారికి హైకోర్టు తీర్పు కాపీని అందజేస్తున్న పాలకవర్గం

భిక్కనూరు, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): బస్వా పూర్ విండోకు పాత పా లకవర్గానికి కొనసాగిం చాలని హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో గు రువారం జిల్లా సహకార అధికారి రామ్మోహన్‌కు పా లకవర్గసభ్యులు తీర్పు కాపీ ని అందించారు. ఈ సందర్భంగా వీండో పాలకవర్గసభ్యులు మాట్లా డుతూ హైకోర్టు తీర్పు మేరకు బస్వాపూర్ విండోకు పాత పాలకవర్గాన్ని యాథావిధిగా కొనసాగిస్తు ఉపాధ్యక్షులు మద్దిస్వామిని చైర్మన్‌గా వెంటనే నియమించాలని జిల్లా సహకార అధికారిని కోరినట్లు తె లిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు పాతురి రాజు, గౌరిగారి సుధాకర్ రెడ్డి, రాంరెడ్డి, నర్సింలు, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

బాన్సువాడ టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఆర్టీసీ వి శ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ ఆనందం డిమాండ్ చేశారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలో నిర్వహించిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ వి శ్రాంత ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలన్నారు. ఈ కార్య క్రమంలో బాన్సువాడ శాఖ అధ్యక్షుడు కౌసర్, కార్యదర్శి దోసెపల్లి శంక ర్ తదితరులున్నారు.

గ్రంథాలయ భవనం మంజూరు చేయండి

భిక్కనూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేం ద్రంలో గ్రంథాలయ నూతన భవనాన్నిమంజూరు చేయాలని కోరుతూ గురువారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డిని నాగిరెడ్డిపేట మాజీ జడ్పీటీసీమనోహర్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలోని 27 గ్రామ పంచాయతీల ప్రజలకు ఉపయోగ పడే విధంగా నూతన భవనాన్ని మంజూరు చేయాలని కోరారు.

ప్రజా సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షించాలి



భూంపల్లిలో వీధులు పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో

సదాశివనగర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రామంలో పరిశుభ్రతతో పాటు ప్రజా సౌకర్యాలను గ్రామ స్థాయి మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని జ డ్పీ సీఈవో చందర్‌నాయక్ తెలి పారు. మండలంలోని భూంపల్లి గ్రా మపంచాయతీ పరిధిలో శానిటేషన్ కార్యక్రమాలు, పల్లె దవాఖాన, జడ్పీ హెచ్ఎస్ పాఠశాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ గ్రామంలోని పల్లె దవాఖానలో ప్రజలకు అవసరానికి సరిపడ మం దులు అందుబాటులో ఉంచుకుని వైద్యం అందిం చాలని తెలిపారు. పాఠశాలలో ప్రతి ఉపాధ్యా యుడు బాధ్యతగా పనిచేస్తు విద్యార్థులకు మెరు గైన విద్యను అందించాలని మెనూ ప్రకారం మ ధ్యాహ్న భోజనం సక్రమంగా అందించాలని వీధు లను మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ మంచినీటి కుండీలను శానిటేషన్ నిర్వ హిస్తు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అధికారు లు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీఓ సంతోష్‌కుమార్, ఎంపీఓ సురేందర్‌రెడ్డి, ఏపీఎం రాజిరెడ్డి, ఏపీఓ శ్రీనివాస్, ఈసీ మధు, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ తదితరులు పాల్గొ న్నారు.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశాం

(5వ పేజీ తరువాయి...)

గంజాయిపై నిఘాపెట్టడం జరిగింది. మత్తు పదార్థాల నివారణకు నార్కో టిక్ టీంను సైతం ఏర్పాటు చేశాం.

ఆంధ్రజ్యోతి: సైబర్ నేరాలు ఎక్కువయ్యాయా?

ఎస్పీ: జిల్లాలో సైబర్ నేరాల కేసులు నమోదవుతున్నాయి. సైబర్ నేరా లపై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ఆయా పోలీసుస్టేష న్‌ల వారీగా అవగాహన చేపడుతున్నాం. జిల్లావ్యాప్తంగా 859 సైబర్ నేరాల కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల ద్వారా రూ.2.93 కోట్ల వరకు నష్టపో యారు. ఇందులో 311 కేసులను పరిష్కరించాం. రూ.46 లక్షలు సైబర్‌నేరగాళ్ల నుంచి రికవరి చేయడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను ఎన్ని రికవరీ చేశారు?

ఎస్పీ: దొంగిలించబడిన సెల్‌ఫోన్‌ల రికవరీలో రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లా మొదటిస్థానంలో ఉంది. జిల్లాలో ఇప్పటి వరకు 2,140 సెల్‌ఫోన్‌లను రికవరీ చేసి ఆయా బాధితులకు అందజేశాం. సెల్‌ఫోన్‌లు పోయినట్లు పోలీసులకు వచ్చిన ఫిర్యాదు మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి చోరీకి గురైన సెల్‌ఫోన్‌లను రికవరీ చేయడానికిప్రయత్నిస్తున్నాం. ఇందు కోసం పోలీసు కార్యాలయంలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేశాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఇప్పటివరకు ఎన్ని దొంగతనం కేసులు నమోద య్యాయి?

ఎస్పీ: జిల్లాలో దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నాం. పోలీసుస్టేషన్‌ల వారిగా ఆయా కాలనీలలో పెట్రోలింగ్ నిర్వహి స్తున్నాం. ఈ ఏడాది కాలంలో ఇప్పటి వరకు 611 దొంగతనం కేసులు నమోద య్యాయి. ఇందులో 278 కేసులను ఛేదించాం. ఈ కేసుల ద్వారా రూ.1.29 కోట్ల సొత్తును రికవరీ చేయగలిగాం. దొంగతనా లు జరిగిన వెంటనే చుట్టు పక్కల ఉన్న సీసీ కెమెరాలతో దొంగల ముఠాను గుర్తించి సాంకేతిక పరిజ్ఞా నంతో దొంగలను పట్టుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: భూకబ్జాదారులు, ఆక్రమణదారులపై ఎలాంటి చర్యలు తీ సుకుంటున్నారు?

ఎస్పీ: జిల్లాలో ఎవరైన భూ కబ్జాలకు, ఆక్రమణాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తే పోలీసు శాఖ పరంగా కేసులు నమోదుచేసి వారిని జైలుకు పంపుతున్నాం. అక్రమ దందాలకు పాల్పడే వారిపై సైతం నిఘా పెట్టి నియం త్రిస్తున్నాం.

ఎల్ఆర్ఎస్ సర్వే పక్కాగా నిర్వహించాలి

(5వ పేజీ తరువాయి...)

మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదలశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సం గ్వాన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలను పరిశీలించా రు. ఈ సందర్భంగా తొలుత రాశీవనంలో కలెక్టర్ మొక్కను నాటారు. అనం తరం ఎన్‌సీసీ విద్యార్థులచే గాడ్ ఆఫ్ హనర్ స్వీకరించారు. కళాశాలలోని కం ప్యూటర్ ల్యాబ్, ఫారెస్ట్రీ ల్యాబ్‌లను పరిశీలించి విద్యార్థులను సంబంధిత సబ్జె క్టుపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న పనికిరాని స్క్రాప్‌ను నిబంధనల మేరకు తొలగించాలని అన్నారు.అనంతరం ప్రిన్సిపల్ గదిలో పలు అంశాలపై చర్చించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు,బోధన అంశా లపై ప్రిన్సిపల్ విజయ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ రంగనాథ్‌రావు, తహసీల్దార్ జనార్దన్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

- తహసీల్దార్‌లు సత్వర చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి టౌన్(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై తహసీల్దార్‌లు సత్వర చర్యలు తీసుకోవాలని, నిర్ణిత గడువులోగా ఆయా పనులు పూర్తిచేసి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్‌లో ఆర్‌డీఓలు, తహసీల్దార్‌లు, నాయబ్ తహసీ ల్దార్‌లు, మండల సర్వేయర్లు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ తదితర అంశాలపై సమీ క్షించారు. ధరణి,రాష్ట్ర జిల్లా ప్రజావాణి దరఖాస్తులు, అన్నిరకాల ధ్రువీకరణ పత్రాలు, భూసంబంధ కేసులు, భూసేకరణ, మానవహక్కుల కమీషన్,ఎస్‌సీ కమీషన్, ఎస్‌టీ కమిషన్ కేసుల వివరాలు, ప్రభుత్వభూముల ప్రోటెక్షన్, ప్ర త్యేక ఓటరు నమోదు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై వివరాలు సేకరించారు. ధరణికి సంబంధించినఅంశాలపై ప్రతిరోజు రెండు మండలాలపై సమీక్ష నిర్వ హిస్తామని తెలిపారు. ప్రజావాణి కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన భూసేకరణ చేపట్టాలని అన్నారు. ఎంఎల్‌సీ కోసం ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయా లనితెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి,ఆర్‌డీఓ రంగనాథ్‌రావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ ఎమ్మెల్యే కారును ఢీకొట్టిన లారీ

(5వ పేజీ తరువాయి...)

వద్ద ప్రమాదం జరిగింది. లారీ బలంగా ఢీకొట్టడంతో.. కారు వెనుక భాగం స్వల్పంగా దెబ్బతింది. కారులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే పాయల శంకర్ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. కాగా.. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్ల ప్రక్రియలో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న ఎ మ్మెల్యే పాయల శంకర్.. వెంటనే అక్కడి నుంచి ఆదిలాబాద్‌కు బయలుదేరిన క్రమంలో ఈ ప్రమాదం జరిగింది.

లింగ నిర్ధారణపై నిఘా

(5వ పేజీ తరువాయి..)

సెంటర్లపై నిఘా పెట్టి వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖలో సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించినట్లు సమాచారం. జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లను గుర్తించి అందులోని మిషన్‌లను సీజ్ చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా అన్ని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసి తమకు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖకు ఆదేశించి నట్లు సమాచారం. అనుమతులు లేకుండా ఆసుపత్రుల్లో స్కానింగ్ సెంటర్‌లు నిర్వహిస్తున్న వారిపైచర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్

బాన్సువాడ టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఇచ్చిన హామీల ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సీఎండీఏ కార్యాలయ ముట్టడికి చలో హైదరాబాద్ కా ర్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఖలీల్ మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులందరికీ కనీస వేతనంగా 26వేలు చెల్లించా లని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆ యన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుజ్జిగారి సాయిలు, కార్యదర్శి మే తరిరాజు, శివరాజులు, కంటి రాజేశ్, సాయిలు తదితరులున్నారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

బాన్సువాడటౌన్: కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పనిచేస్తున్న ఏడుగురు కా ర్మికులను సంబంధిత కాంట్రాక్టర్ విధుల నుంచి తొలగించాడని, వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ నాయకుడు దుబాస్ రాములు డిమాం డ్ చేశారు. శుక్రవారం బాన్సువాడలో కార్మిక శాఖ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకారణం గా కార్మికులను విధుల్లో నుంచి తొలగించడం సమంజసం కాదన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి	- దేవర
దర్శన్	- ద లాస్ట్ డ్యాన్స్ పొట్టేల్
ప్రియా 35	- విశ్వం
ప్రియా 70	- లగ్గం

బాన్సువాడ

మహేశ్వరి	- వేట్టయన్ (ది హంటర్)
వెంకటేశ్వర	- విశ్వం

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	160	200	220
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

